మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సత్యశివరామ్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చుండ్రు సత్యశివరామ్ నియమితులయ్యారు. నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కెఎస్.జ్యోతిశేఖర్‌రెడ్డి జారీ చేశారు. ప్రస్తుతం రైజింగ్ హాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థలో సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా శివరామ్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ రాష్ట్ర వైస్ ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి, నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ సంయుక్త కార్యదర్శి నల్లమిల్లి ధర్మరెడ్డి తదితరులు అభినందించారు.

బరువును మించి.. బడి సంచి..

- ఏటా పెరుగుతున్న పుస్తకాలు
- చెప్పినవి కొనాల్సిందేనని పాఠశాలల ఒత్తిడి
- వయసుకు మించిన భారం..
- ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం

రాజోలు చెందిన విశ్వాస్ తాటిపాకలో ఓ ప్రయివేటు పాఠశాలలో చదువుతున్నాడు. నిత్యం అధిక బరువున్న బ్యాగు వేసుకుని బడికి నడుచుకుంటూ వెళ్లేవాడు. మొదట్లో నడుమునొప్పి రాగా సాధారణమే అని భావించిన తల్లిదండ్రులు పట్టించుకోలేదు. తరచూ నడుమునొప్పి వేధిస్తుండడంతో వైద్యుడిని సంప్రదించగా.. అధిక పుస్తకాల బరువుతోనే ఈ సమస్య వచ్చిందని చెప్పారు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులే ద్విచక్ర వాహనంపై దించుతున్నారు. ఇది ఒక్క విశ్వాస్ సమస్య మాత్రమే కాదు దాదాపు ప్రస్తుత విద్యార్థులందరిదీ.. ఒక్కొక్కరికీ ఒక్కో సమస్య ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు.

ప్రజాశక్తి - రాజోలు

ఉదయం ఎనిమిది అయ్యిందంటే.. విద్యార్థులు బడి సంచులు భుజాన వేసుకుని భారంగా నడవడం చూస్తుంటాం. మెడ వంగిపోతుందా.. అనేంత బరువుంటుందా సంచి. పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపించే బ్యాగు మోత తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. శక్తి మించి బరువుండే పుస్తకాల సంచిని మెడలో వేసుకొని వెళ్తే నానా అవస్థలు పడుతుంటారు. పిల్లల శరీర బరువులో బ్యాగు బరువు 10 శాతం మించొద్దనే విషయమై విద్యావేత్తలు అనేక సార్లు సూచించినా.. ప్రభుత్వాలు నియమించిన విద్యా కమిటీలు ఆ మేరకు ప్రతిపాదనలు చేసినా.. అమలు కొరవడింది. పాఠశాలల ప్రారంభమైంది దీనిపై నిర్దిష్ట ప్రయత్నాలు జరగడంలేదని విద్యానిపుణులు, పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు.

నిబంధనల ప్రకారం

సాధారణంగా 8 నుంచి 10 తరగతి చదివే ఆరోగ్యకరమైన చిన్నారి బరువు 25 నుంచి 35 కేజీలు ఉంటుంది. కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు 10 నుంచి 15 కేజీల బరువున్న పుస్తకాల బ్యాగులను మోసుకుంటూ వెళుతున్నారు. నిబంధనల ప్రకారం 1 తరగతి విద్యార్థి 750 గ్రాములు, 2వ తరగతి 2 కేజీలు, 3, 4 తరగతుల పిల్లలు 3 కేజీలు, 5వ తరగతి 4 కేజీలు, 6 తరగతి 6 కేజీలు, 7వ తరగతి 8 కేజీలు, 8వ తరగతి 10 కేజీలు, 9, 10 తరగతుల పిల్లలు 12 కేజీలు మాత్రమే బరువు మో యల్సి ఉంది. ఈ నిబంధనలకు భిన్నంగా రెట్టింపు బరువు మోస్తున్నారు. అనారోగ్య సమస్యలుఆయా స్కూల్ బ్యాగులను మోస్తున్న విద్యార్థులు చిన్న వయసులోనే నడుము, మోకాళ్ల నొప్పులు, ఇతరత్రా అర్థో సమస్యలతో బాధ పడుతున్నట్లు తల్లి దండ్రులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్కూలు బ్యాగుల బరు వును తగ్గించాలని భావించిన ప్రభుత్వం గతంలో ఆయా పాఠ శాలల యాజమాన్యాలకు పలు మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ వీటిని అమలుచేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు.

ప్రయివేటు పాఠశాలల్లో ఇలా..

తరగతిబ్యాగు బరువు (కిలోలు).. ఒకటి- 6, రెండు-7, మూడు-9, నాలుగు-12, ఐదు-14, ఆరు-16,ఏడు-18, ఎనిమిది,తొమ్మిది -25, పది- 25 పైబడి

పట్టని ప్రయివేటు విద్యాసంస్థలు

జిల్లాలో 456 ప్రయివేట్ పాఠశాలలు ఉన్నాయి.ఇందులో సుమారు రెండు లక్షల మంది పైగా విద్యార్థులు చదువుతున్నారు. బరువులు పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని యూనిసెఫ్‌తో బాటు వివిధ సంస్థల సర్వేలు చెబుతున్నాయి. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంటే ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లలోనే పుస్తకాల బరువు అధికంగా ఉంటుంది. క్లాస్, ఫెయిర్ వర్క్ కోసం ప్రత్యేకంగా వేరువేరు నోట్ బుక్కులు ప్రతిరోజూ తెప్పిస్తున్నారు. ఇంటికి తీసుకెళ్లాల్సిన అవసరం లేని పుస్తకాలు, నోట్‌బుక్స్‌ను భద్ర పర్చుకునేందుకు తరగతి గదుల్లో అల్మారాలు, ర్యాక్‌లను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. కానీ ఏ ఒక్క పాఠశాలలోనూ ఈ ఏర్పాట్లు లేవు. కొన్ని పాఠశాలలు బహుళ అంతస్తుల భవనాల్లో ఉండటంతో మోత బరువుతో మెట్లు ఎక్కుతున్న విద్యార్థులు వెన్ను, మోకాళ్ల నొప్పులతో సతమతం అవుతున్నారు. శక్తికి మించి బరువు మోయడంతో వారి ఎదుగుదలపై కూడా ప్రభావం పడుతోంది.

నాడీవ్యవస్థపై ప్రభావం

చిన్న పిల్లలపై అధిక బరువు పడితే భవిష్యత్తులో నాడీ వ్యవస్థపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంది. మెడ,నడుము, భుజాల నొప్పులు వస్తాయి.బ్యాగు ఒక వైపు వేసుకోవడంతో కండరాల నొప్పి, ఛాతీమీద ఒత్తిడి పెరుగుతోంది. వెన్నెముకలో సమస్యలు ఏర్పడి సర్వైకల్ స్పాండిలోసిస్ ఏర్పడుతోంది. వెన్నెముక కింది భాగంలో స్పోలియోసిస్, లార్డోసిస్ సమస్యలు, ఎదిగే పిల్లల్లో ఎముకల పెరుగుదల తగ్గుతుంది.

-డాక్టర్ జి.రమేష్, చిన్నపిల్లల వైద్యులు, రాజోలు

డిసిసి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

రూ.17,994 కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రతిపాదన

ప్రజాశక్తి - అమలాపురం

2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.17,994 కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ.3,706 కోట్లు అదనంగా ప్రతిపాదించినట్లు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా సంప్రదింపుల కమిటీ (డిసిసి), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డిఎల్‌ఆర్‌సి) సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ప్రాధాన్య రంగానికి రూ.15,472 కోట్లు, మిగిలిన రంగాలకు రూ.2,523 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ.17,994 కోట్ల వార్షిక ప్రణాళిక లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకునేందుకు బ్యాంకులు కృషి చేయాలన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి బ్యాంకర్లు సమన్వయంతో గేదెలు, ఆవులు నిర్వహణ కొరకు రుణాలు సమృద్ధిగా అందించాలన్నారు. స్వయం సహాయక సంఘాల డిపాజిట్ నిధులు వారి యొక్క ఆర్థిక అవసరాలకు విని యోగించుకు నేందుకు బ్యాంకర్ల అవకాశం కల్పించాలని సూచించారు. టిడ్కో రుణాలు మూడు ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో అందించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులకు రుణాల కల్పన చేయాలన్నారు బ్యాంకర్ల సమావేశాలకు ప్రభుత్వ పథకాల అమలు తీరుతెన్నులపై పూర్తి అవగాహన ఉన్న బ్యాంకు అధికారులు మాత్రమే హాజరయ్యేలా ప్రాంతీయ మేనేజర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ఫలవంతమైన సమీక్షలు ద్వారా అర్హులందరికీ రుణాల కల్పన, ఆర్థిక అక్షరాస్యతపై అవగా హన పెంపొందిస్తూ జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని ఆయన సూచించారు. రుణ ప్రతిపాదన లు బ్యాంకుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త లక్ష్య సాధనలో కీలక భాగ స్వాములు కావాలని అన్నారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవవర్మ గత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో వివిధ బ్యాంకుల పాత్ర, బ్యాంకింగ్ రంగానికి సంబం ధించిన కీలక సూచికల్లో ప్రగతి, ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంక్ లింకేజ్ రుణాలు, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు తదితరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2025-26 ఆర్థిక సంవ త్సరానికి వ్యవసాయరంగానికి రూ.11,934 కోట్లు, ఎంఎస్ఎంఇ రంగానికి రూ.2,871 కోట్లు రుణ లక్ష్యాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. గతంలో కంటే ప్రణాళిక లక్ష్యాల సాధ నలో బ్యాంకులు మంచి ప్రగతి కనబరచాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ గతంలో మాదిరిగా బ్యాంకులు మరింత కీలకంగా వ్యవహరించి లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా 2025- 26 పొటెన్షియల్ వార్షిక క్రెడిట్ ప్లాన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఐ జోనల్ అధికారి గిరిధర్, యుబిఐ రీజినల్ మేనేజర్ రంగయ్యనాయుడు, జిల్లా స్థాయి అధికారులు బ్యాంకర్లు పాల్గొన్నారు.

ఇకెవైసి పూర్తి చేసేందుకు కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాలకు అర్హులైన రైతులకు ఇకెవైసి పూర్తి చేసేందుకు కృషి చేయాలని వ్యవసాయ సహాయ సంచాలకులు కాకి నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని 4 మండలాల విఎఎలకు కొత్తపేట ఎడిఎ ఎంవి.రామారావుతో కలిసి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇకెవైసిని పూర్తి చేయకపోవడానికి గల కారణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులకు తక్షణమే ఇకెవైసి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడువు తక్కువగా ఉందని ఒకటి రెండు రోజుల్లోనే పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన రైతులు ఒక్కరు మిగిలినా అందుకు సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన బాధ్యత విఎఎలపైనే ఉందన్నారు. జాబితాలో పేరు నమోదైన వారిలో ఎవరైనా మృతి చెందితే వారి స్థానంలో వారి వారసులకు ఆన్‌లైన్ చేయాలన్నారు. పనిలో అప్రమత్తంగా వ్యవహరించాలని, రైతులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో టెక్నికల్ ఎఒ కె.సునీత, విఎఎలు పాల్గొన్నారు.

సమావేశ:లో మాట్లాడుతున్న ఎడిఎ కాకి నాగేశ్వరరావు

32వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - మండపేట

నిరసన వ్యక్తం చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులు

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇంజినీరింగ్ కార్మికుల చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 32వ రోజుకు చేరింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జీతాలు పెంచి తమను ఆదుకోవాలన్నారు. కార్మికులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని, ఏళ్ల తరబడి ఎన్నో సమస్యలతో సతమవుతున్న తమను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కప్పల అన్నవరం, పిట్టా ప్రవీణ్‌కుమార్, సైనం భాస్కరరావు, మందపాటి గన్నియ్య, వెంకటేశ్వర్లు, తలాటి వెంకన్న, వాసంశెట్టి బాలరాజు, టెకి వెంకన్న, కప్పల సురేంద్ర, గంటి నవీనకుమార్, తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

ప్రజాశక్తి - అమలాపురం

యూనియన్ సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణవేణి

స్కూల్, కాలేజీలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్‌కు చెల్లించాల్సిన మూడు నెలల బకాయిలను తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా కోశాధికారి కె.కృష్ణవేణి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో పాఠశాలలు, కళాశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సమావేశం విజయ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో రోజులు గడుపుతున్న శానిటేషన్ వర్కర్స్‌కి ప్రతి నెల వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. నెలలు తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమ మాట్లాడుతూ శానిటేషన్ వర్కర్స్‌కి గుర్తింపు కార్డులు, యాసిడ్, పరికరాలు, బ్లౌజులు, బూట్లు, యూనిఫామ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీత, భవాని, రమాదేవి, దేవి, నాగవేణి, రామలక్ష్మి, విజయ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైల్‌ను సందర్శించిన న్యాయమూర్తి

ప్రజాశక్తి - కొత్తపేట



ఖైదీలతో మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీలక్ష్మి

స్థానిక సబ్ జైల్‌ను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మి సందర్శించారు. ప్రతినెల సబ్ జైల్‌లో ఖైదీలకు అందించే సేవలు, ఆహార నియమాలపై పరిశీలించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం న్యాయమూర్తి సబ్ జైలును సందర్శించి ఖైదీలతో మాట్లాడారు. ఆహార వసతులు, పరిశుభ్రత, ఖైదీలకు లీగల్ ఎయిడ్ ద్వారా న్యాయవాదుల నియామకం తదితర అంశాలపై జైలు అధికారులతో చర్చించారు. వంట, పాఠశాల, బాత్ రూమ్స్ పరిశుభ్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్లు టిఎస్ఎస్.మోహన్, పిఎల్‌వి.ఆంజనేయులు, జైలు అధికారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి అండగా ఎన్ఆర్ఐ

ప్రజాశక్తి - ఆలమూరు

ఎన్ఆర్ఐ అత్తిలి రమేష్

మండలంలోని బడుగువానిలంకకి చెందిన విద్యార్థిని కోమలి రమాదేవి చెముడులంక జడ్‌పి హైస్కూల్లో పదో తరగతిలో 564 మార్కులు సాధించింది. ఆ విద్యార్థిని ఉత్తమ మార్కులు సాధించినా ఆ కుటుంబంలో సంతోషం లేకుండా పోయింది. ఆమె తండ్రి భాల్యంలోనే మృతిచెందగా తల్లి వ్యవసాయ కూలి పనులకు వెళ్లి ఈ అమ్మాయిని ఇప్పటివరకు చదివించింది. విద్యార్థిని చెల్లి మానసిక వ్యాధితో బాధపడుతుంది. ఆ కూలి పని డబ్బులతోనే మందులు కొనాలి. ఇప్పటికి ఆ అమ్మాయికి వికలాంగ పింఛన్ మంజూరు కాలేదు. ఈ నేపథ్యంలో చదువుకు స్వస్తి చెప్పి అమ్మతోపాటు పనికి వెళ్లడం తప్ప వేరే మార్గం అమ్మాయికి కనిపించ లేదు. అయితే చదువుపై ఉన్న ఆసక్తితో పాలిటెక్నిక్‌కు దరఖాస్తు చేయగా సూరంపాలెం ఆదిత్య కళాశాలలో డిప్లమో కంప్యూటర్ ఇంజనీరింగ్ ఉచిత సీటు లభించింది. అయినప్పటికీ కాలేజీ బస్సుకు రూ. 27 వేలు, పుస్తకాలు, యూనిఫామ్స్‌కి రూ.25 వేలు ఖర్చు పెట్టే ఆర్థిక స్థోమత లేదు. ఈ విషయం తెలుసుకున్న ఆ హైస్కూల్ పూర్వ విద్యార్థి దూలం శ్రీనివాస్ ఇటీవల రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. అయితే లంక గ్రామాల్లో ఎన్నో సేవా, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే మడికికి చెందిన అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అత్తిలి రమేష్ దృష్టికి ఈ విద్యార్థి విషయం వెళ్ళింది. వెంటనే స్పందించిన ఆయన ఆ అమ్మాయి చదువు పూర్తయ్యే వరకు తాను బాధ్యతలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తన సోదరుడిని మంగళవారం రమాదేవి ఇంటికి పంపించి చదువుకు కావాల్సిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమెరికా నుంచి వీడియో కాల్ ద్వారా రమేష్ ఆ అమ్మాయితో మాట్లాడి ఖర్చులు సంగతి నేను చూసుకుంటాను కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకుని కుటుంబానికి అండగా ఉండి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఎంతో మంచి మనస్సుతో ఆదుకునే దాత ఆశయం నెరవేరితే ఆ కుటుంబానికే కాదు ఎందరికో ఎనలేని ఆనందం కలుగుతుందనడంలో అతిశయోక్తి లేదు.

కార్టూ'నిజం'

కాలువల ఆధునికీకరణకు చర్యలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రవ్వ ఆన్‌షక్షర్ ప్లాంట్ ఎఒకు వినతిపత్రం ఇస్తున్న రైతులు

సిఎస్ఆర్ నిధులతో కాలువలను ఆధునీకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. మంగళవారం ఎస్.యానాం రవ్వ ఆన్‌షోర్ ప్లాంట్ ఎఒ సోమన్‌దేవ్‌ను పలువురు రైతులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ డ్రెయిన్లలో ఉప్పునీరు ఎగదన్నడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూనవరం మొగ ద్వారా ఉప్పలగుప్తంలో ఉన్న పాయకారావు కోడు డ్రెయిన్‌తో పాటు మైనర్ డ్రెయిన్ల ద్వారా సముద్రపు ఉప్పు నీరు ఎగదన్ని పంట పొలాలను ముంచెత్తుతుందన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.ఉప్పలగుప్తం రైతు సమస్యలను సిఎస్ఆర్ నిధులతో పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. సమస్యను ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, కలెక్టర్ మహేష్‌కుమార్‌ల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎఒ సోమన్‌దేవ్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం డిసి ఛైర్మన్ దంగేటి చిట్టిబాబు, నీటి సంఘ అధ్యక్షుడు మోటూరి రవికుమార్, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, నాయకులు రవణం మధు, చిక్కం భీముడు, నాగులపల్లి పాపయ్యరాజు, కోడి శివ, సలాది కన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్‌కు నగదును అందిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

ప్రజాశక్తి - ఆలమూరు

ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులకు ఆలమూరు ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. విద్యార్థుల ఫీజుల నిమిత్తం రూ.1.24 లక్షలను ట్రస్ట్ వైస్ ఛైర్మన్ గుణ్ణం వీర్రాజు, జాయింట్ సెక్రటరీ గారపాటి త్రిమూర్తులు ప్రిన్సిపల్ నల్లమిల్లి సురేష్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా రూ.1.24 లక్షలను అందజేసినట్లు తెలిపారు. ట్రస్టు అందిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

భవానీ కేసుపై ఎస్‌టి కమిషన్ విచారణ

ప్రజాశక్తి - అమలాపురం

ఎస్‌టి కమిషన్‌తో భవానీ భర్త వెంకటేశ్వరరావు

మండలంలోని చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి రొడ్డా భవానీ ఆత్మహత్యకు సంబంధించిన కేసుపై జాతీయ ఎస్‌టి కమిషన్ విచారించింది. మంగళవారం హైదరబాద్‌లో జాతీయ ఎస్‌టి కమిషన్ విచారణకు జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావుతోపాటు, రొడ్డా భవాని భర్త వెంకటేశ్వరరావు, న్యాయ పోరాట సమితి కన్వీనర్ బొంతు రమణ, ఎస్‌టి ఉద్యోగ సంఘం నాయకులు మొగిలి మల్లయ్య, తదితరులు హాజరయ్యారు. ఉప్పలగుప్తం ఎంపిపి భర్త, వైసిపి దంగేటి రాంబాబు వేధింపులతో రొడ్డా భవానీ ఆత్మహత్యకు పాల్పడిందని, ఆ కేసులో స్థానిక మంత్రి అండదండలతో దంగేటి రాంబాబును కేసు నుంచి తప్పించారని జాతీయ ఎస్‌టి కమిషన్‌కు మృతురాలి భర్త వెంకటేశ్వరరావు జాతీయ ఎస్‌టి కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన విచారణకు హాజరైన ఎస్‌పి కృష్ణారావును కేసు పూర్వపరాలను కమిషన్ అడిగి తెలుసుకుంది. త్వరలోనే ఈ కేసుకు సంబంధించిన ఆదేశాలను కమిషన్ వెల్లడించనుంది.

పిహెచ్‌సి వైద్యాధికారులు నియామకం

ప్రజాశక్తి - అంబాజీపేట, మామిడికుదురు



డాక్టర్ సుమప్రియ



డాక్టర్ జాన్‌లెవీ

ముక్కామల పిహెచ్‌సి వైద్యాధికారిణిగా డాక్టర్ కాశీ సుమప్రియ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణాజిల్లా తాళ్లపాలెం పిహెచ్‌సి నుంచి సాధారణ బదిలీపై ఆమె ఇక్కడ నియమితులయ్యారు. సిహెచ్ఒ ఎం.రవికుమార్, వైద్య సిబ్బంది, ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ కావడంతో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై దృష్టి సారించాలని అన్నారు. ఎప్పటికప్పుడు మురుగునీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఏ ఆరోగ్య సమస్య వచ్చినా పిహెచ్‌సిలో సేవలను వినియోగించుకోవాలని కోరారు. అలాగే మామిడికుదురు మండలం నగరం పిహెచ్‌సి వైద్యాధికారిగా డాక్టర్ జాన్‌లెవీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన డిఎం హెచ్ఒ కార్యాలయంలో ఆర్‌బిహెచ్‌కె, ఎంసిడి విభాగంలో నోడల్ అధికారిగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ వైద్యాధికారిగా విధులు నిర్వహించిన డాక్టర్ స్వర్ణలత ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతులను చేస్తామన్నారు.

అంగర ఎస్ఐగా హరీష్‌కుమార్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఎస్ఐ హరీష్‌కుమార్

అంగర పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా జి.హరీష్‌కుమార్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన అల్లవరం ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. పోలీసు వ్యవస్థ పట్ల నమ్మకం కలిగించేలా పని చేస్తానని తెలిపారు. ఇప్పటి వరకూ పనిచేసిన ఎస్ఐ రవికుమార్ పశ్చిమగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు.

కల్యాణ మండపాన్ని పరిశీలించిన టిటిడి జెఇ

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురులో నిరుపయోగంగా ఉన్న టిటిడి కల్యాణ మండపాన్ని టిటిడి జెఇ సాగిరాజు శ్రీరామరాజు మంగళవారం పరిశీలించారు. ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ కల్యాణ మండపాన్ని వినియోగంలోకి తీసుకురావాలని కోరిన నేపథ్యంలో స్థలదాత ఈలి శ్రీనివాసరావు, స్థానికులతో టిటిడి జెఇ మాట్లాడారు. సీలింగ్ పాడైపోయిందని కావున స్లాబ్ వేయాలని కోరారు. ఈ ప్రాంత వాసులకు కల్యాణ మండపం అందుబాటులో లేక ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సివస్తుందని వివరించారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం సెంటర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారి 216లోని పల్లిపాలెం వద్ద సోమవారం అర్ధరాత్రి సమయంలో బైక్‌పై అమలాపురం వైపు వెళ్తున్న భీమవరపు బాలయోగి(45) అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కాలువలో పడి మృతి చెందాడు. మంగళవారం ఉదయం అతని మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలాన్ని సిఐ మోహన్‌కుమార్, ఎస్ఐ జ్వాలాసాగర్ చేరుకుని పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఉన్న సిసి పుటేజ్ పరిశీలించగా వేగంగా బైక్ నడిపి, అదుపుతప్పి ప్రమాదం భారిన పడి బాలయోగి మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మృతుడు అమలాపురం మన్నా కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డీజిల్ ట్యాంకర్ సీజ్

ప్రజాశక్తి - తాళ్లరేవు

యానాం నుంచి డీజిల్ అక్రమంగా తరలిస్తున్న ట్యాంకర్‌ను సీజ్ చేసి ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం కోరంగి పోలీస్ స్టేషన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయిల్ ట్యాంకర్ గుర్తించామన్నారు. అనకాపల్లికి చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని సుమారు 10 వేల లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి
ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

మండల కేంద్రమైన జగ్గంపేట శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై మంగళవారం పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేశారు. సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్ఐ రఘునాథరావు సిబ్బందితో కలిసి గోకవరం రోడ్డులోని పోలవరం కాలువ పక్కన పేకాట శిబిరంపై దాడి చేశారని, ఐదుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.10,100 నగదు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

అసభ్యకర పోస్టుల కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - పిఠాపురం

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను అవమానపరుస్తూ సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్ట్‌లు చేసిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు పిఠాపురం సిఐ జి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న విశాఖపట్నంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో ప్రధాన నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబుతో కలసి పాల్గొన్న మంత్రి పవన్ కళ్యాణ్‌ను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టును షేర్ చేసిన ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఉప్పలగుప్తం మండలం యానాంకు చెందిన కర్రి వెంకట సాయివర్మ, మచిలీపట్నం మండలం వలందపాలెం గ్రామానికి చెందిన పాముల రామాంజనేయులు, హైదరాబాద్ సరూర్‌నగర్ చెందిన షేక్ మహబూబ్‌ను అరెస్టు చేసినట్టు తెలిపారు.

జగన్‌పై బుచ్చయ్య వ్యాఖ్యలు తగవు

ప్రజాశక్తి - అమలాపురం

మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డిపై టిడిపి సీనియర్ నేత బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యలు తగవని వైసిపి నాయకుడు కుంచే రమణారావు మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. ప్రజా ప్రతినిధిగా బాధ్యతతో వ్యవహరించాల్సిన బుచ్చయ్య పీక పిసికి చంపాలి అన్నట్టు మాట్లాడడం దారుణమన్నారు. మంత్రి పదవి కోసం ఇలా మాట్లాడటం సరికాదన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ అశోక్

బాలల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలల హక్కులు వాటి సంరక్షణ చట్టం, ఫోక్సో చట్టాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్ఐ ఎం.అశోక్ పాల్గొని మాట్లాడారు. బాలల హక్కులతో పాటు ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు బాలల మనుగడ, వారి సంరక్షణ, భాగస్వామ్యం, అభివృద్ధిని, సార్వత్రిక హక్కులను ఆకాంక్షిస్తూ ఆయన వివరించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు.

లోవరాజును పరామర్శిస్తున్న సిఐ శేఖర్‌బాబు

జర్నలిస్టుకు సిఐ పరామర్శ

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక కొత్త కాలనీలో ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పాత్రికేయుడు లోవరాజును సిఐ శేఖర్‌బాబు మంగళవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాత్రికేయునికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

డ్రోన్ల వినియోగంతో పెట్టుబడి తగ్గుదల

ప్రజాశక్తి - అమలాపురం

డ్రోన్ టెక్నాలజీ వ్యవసాయ రంగంలో పెట్టుబడి ఖర్చులను తగ్గించడంలో కీలకంగా మారిందని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ అధికారులు, ట్రిపుల్ ఐటీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు ట్రిపుల్ ఐటీ ఆధ్వర్యంలో సాంకేతిక విద్య, ఇన్నోవేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, ఇతర సంబంధిత రంగాల్లో అనుభవజ్ఞులు తయారు చేస్తున్న ఆధునిక సాంకేతికతతో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో డ్రోన్ టెక్నాలజీపై స్ప్రేయింగ్ స్ప్రెడర్, కెమెరా, థర్మల్ స్కానింగ్ తదితర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. జిల్లాలో పది ఎకరాలు సాధారణ వ్యవసాయ పద్ధతులను, మరో 10 ఎకరాలలో డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయ సాగును ప్రారంభించి తొలిదశలో పైలెట్ ప్రాజెక్టుగా పెట్టుబడి వ్యత్యాసాలను బేరీజు వేయడం జరుగుతుందన్నారు. ప్రయోగశాల ఫలితాల ఆధారంగా సాంకేతికత పెట్టుబడి వ్యయాన్ని ఎంతవరకు తగ్గిస్తుందో అంచనా వేసేందుకు పైలట్ ప్రాజెక్ట్ దోహదపడుతుందన్నారు. ఈ యొక్క పైలెట్ విజయవంతం అయితే జిల్లావ్యాప్తంగా అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. డ్రోన్ టెక్నాలజీతో విత్తనాలు నాటడం, నాట్లు వేయడం, సాగు క్షేత్రాల్లో చీడపీడలు తెగుళ్ల గుర్తింపు కొరకు థర్మల్ స్కానింగ్, కెమెరాలు ద్వారా పరిస్థితులను అంచనా వేయడం జరుగుతుందని వివరించారు. ఎరువులు, క్రిమిసంహారక మందుల స్ప్రేయింగ్, పంటల సాగు క్షేత్రాల్లో పది రోజులకు ఒకసారి డ్రోన్ సహాయంతో క్రిమి కీటకాలు వ్యాప్తి చెందకుండా పంటల వృద్ధి విధానాలు, అంచనా వేస్తూ సస్యశ్యామలంతో పంటలు అధిక దిగుబడులు సాధించేలా ఆధునిక టెక్నాలజీతో పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. గోదావరి, ఆక్వారంగాలలో ఈ డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తున్నారన్నారు. ట్రిపుల్ ఐటీ వారు అండర్ వాటర్ డ్రోన్లు తయారు చేస్తున్నారన్నారు. షిప్ సర్వేలెన్సు, వివిధ డ్యాముల పటిష్ట పరిస్థితులు అంచనా వేస్తున్నారని శ్రీశైలం, గోరకల్లు జల వనరుల డ్యాముల పటిష్ట స్థితిగతులను పరిశీలన చేశారన్నారు. ఒకే మండలంలో పదేసి ఎకరాలు పక్క పక్కన గుర్తించి నివేదిక సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, ట్రిపుల్ ఐటీ డివిజనల్ మేనేజర్ కె.కృష్ణనాయక్, నరేష్‌బాబు, నాగరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులు, ట్రిపుల్ ఐటీ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్

ట్రిపుల్ ఐటీకి పలువురు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - యంత్రాంగం

రామచంద్రపురం మండలంలోని హసన్‌బాద జడ్‌పి హైస్కూల్ నుంచి ఇద్దరు విద్యార్థినులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని పాఠశాల హెచ్‌ఎం పిఎస్‌బిఎస్‌కె.సుందరి తెలిపారు. గ్రామానికి చెందిన విద్యార్థినులు చోడిశెట్టి నాగ విజయ మహేశ్వరి, దాకే ఆకాంక్ష ఎంపికయ్యారని ఆమె వివరించారు. ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు, అభినందనలు తెలిపారు. **ఆలమూరు** మండలంలోని 3 జడ్‌పి హైస్కూల్స్ నుంచి తొమ్మిది మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. స్థానిక బొబ్బా జయశ్రీ జడ్‌పి బాలికల హైస్కూల్ నుంచి పి.రిషితసంతోషిణి, ఎల్.లతిక, ఎల్.హరిత రథిక, ఎన్.సాయిహరిణి, వి.బిందువర్షిణి, పి.గీతాసలోమి, వి.వర్షిత ఎంపికయ్యారు. అలాగే చెముడులంక జడ్‌పి హైస్కూల్ నుంచి డి.సూర్యప్రకాష్, నర్శిపూడి జడ్‌పి హైస్కూల్ నుంచి ఎన్.ప్రణీత ఎంపికయ్యారు. ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను ఎంపిడిఒ ఎ.రాజు, ఎంఇఒలు బి.అప్పాజీ, ఎస్‌వి.సుబ్బరాజు, ఉపాధ్యాయ సంఘాల నేతలు అద్దరి శ్రీనివాసరావు, వైవివి.రమణ, బొంతు లోకేష్, చక్రవర్తి, దుర్గాప్రసాద్ అభినందించారు. **ఆత్రేయపురం** మండలంలో ట్రిపుల్ ఐటీకి ఏడుగురు విద్యార్థినులు ఎంపికయ్యారని ఎంఇఒ ఇ.వరప్రసాదరావు వెల్లడించారు. ర్యాలీ గ్రామంలోని జడ్‌పి ఉన్నత పాఠశాల నుంచి రావి మౌనిక, పెండెం లలిత నాగేశ్వరీ, కొప్పెల్ల భారతి ఎంపికయ్యారు. అంకంపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాల నుంచి గుబ్బల కావ్యసాయిజానకి, సింగడాల రామసంజన ఎంపికయినట్లు ఆయన తెలిపారు. వాడపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన సోమి జ్ఞానసత్యశ్రీ, వెలిచేరు జడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన అన్నందేవర హర్షితచంద్రవిద్య ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను ఎంపిపి కుండా అన్నపూర్ణ, జడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబా, ఎంపిడిఒ బికెఎస్‌-ఎస్‌వి.రామన్ అభినందించారు. **ఉప్పలగుప్తం** మండలంలోని మునిపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని కల్వకొలను నాగదేవి ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. ఆమెను సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎం ఎం.వెంకటసుబ్బారావు, ఎస్‌ఎంసి ఛైర్మన్ వై.కిరణ్, ఉపాధ్యాయులు అభినందించారు.

విజయమహేశ్వరి | దాకే ఆకాంక్ష | కె.నాగదేవి

'నమస్తే' పథకంపై అవగాహన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వీధులలో చెత్తా, చేదారాలను సేకరిస్తూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి మెరుగైన జీవన విధానం కల్పించడమే నమస్తే పథకం ముఖ్య లక్ష్యమని రిసోర్స్ ఆర్గనైజర్ టి.పావని అన్నారు. మంగళవారం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ రవివర్మ అధ్యక్షతన నమస్తే పథకంపై సచివాలయం శానిటేషన్ సెక్రటరీలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో చెత్తా, చేదారాలను సేకరిస్తూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, పిపిఇ కిట్లు, సామాజిక భద్రత ప్రయోజనాలు కల్పించేలా శిక్షణ అందించడం ద్వారా జీవనోపాధిని మెరుగుపరుస్తామని అన్నారు. చెత్తను సేకరించే వారిని శానిటరీ సెక్రటరీలు గుర్తించాలన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం భీమవరానికి చెందిన కోటేకలపూడి నాగ రవీంద్రకుమార్, విజయవాణి దంపతులు 1 లక్ష 11 వేల 116 రూపాయలను ఆలయ డిసి నల్లం సూర్యచక్రధరావుకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలతో పాటు స్వామి వార చిత్రపటాన్ని అందజేశారు. ర్యాలీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వార్ల ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదాన నిర్వహించేందుకు విశాఖపట్నంకి చెందిన ప్రతాప సాయిశంకర్, పద్మ హేమమాలిని దంపతులు రూ.10,116 విరాళాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి బివి.వెంకటరమణమూర్తికి అందజేశారు. దాతలను స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు.

వాకలగరువులో అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

వ్యాక్సిన్లు, రేచీకటిపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

వాకలగరువు న్యూ కాలనీ, తొండవరం అంగన్‌వాడీ కేంద్రాల్లో వ్యాక్సిన్లు, రే చీకటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం అంబాజీపేట పిహెచ్‌సి సిహెచ్‌ఒ బి.అప్పారావు ఆధ్వర్యంలో ఐదేళ్ల పిల్లలు, తల్లులకు ఒఆర్‌ఎస్, జింక్ టాబ్లెట్లు యొక్క విశిష్టపై అవగాహన కల్పించారు. పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలన్నారు. వీటా ద్రావణాన్ని, రే చీకటిపై అవగాహన కల్పించారు. భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఎస్(ఎం) ఎ.రాధా నరసింహం, ఎంపిహెచ్‌ఎ(ఎం) జెవిఎస్‌ఆర్.ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పి పి.సుభాషిణి, సంధ్య, ఎఎన్‌ఎం జ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రోత్సాహక బహుమతులు అందజేత

ప్రజాశక్తి - రావులపాలెం

మండల స్థాయిలో ఉత్తమ విద్యార్థులుగా ఎంపికైన విద్యార్థులకు కాశీ అన్నపూర్ణ దేవి సేవా సంస్థ మంగళవారం ప్రోత్సాహక బహుమతులను అందజేసింది. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం జ్ఞానేశ్వరి అధ్యక్షతన ఎస్‌ఎంసి ఛైర్మన్ కోట సోమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నతపాఠశాల ఎస్‌ఎంసి ఛైర్మన్ నందం వీరవెంకట సత్యనారాయణ, ఎంఇఒలు బి.శ్రీనివాసరాజు, ఆర్.నాగ కుమార్, ఎస్‌ఎంసి ఛైర్మన్‌లు జాలాది సహదేవుడు, రమేష్, సుబ్బాయమ్మ, హెచ్‌ఎంలు శేషుకుమార్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకేజీపై పక్కాగా చర్యలు

ప్రజాశక్తి - మామిడికుదురు

తాటిపాక జిసిఎస్ పరిధిలో గ్యాస్ లీకేజీల నివారణకు ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటామని గెయిల్ జిఎం ముఖర్జీ తెలిపారు. మంగళవారం నగరంలో గేయిల్ టెర్మినల్‌ను ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం సందర్శించింది. తహశీల్దార్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రమాదాల సమయంలో నివారణ చర్యలపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ భూపేంద్రకుమార్ సారధ్యంలో గెయిల్ కార్యకలపాలను పరిశీలించారు. నిరంతరం రక్షణ బృందం పర్యవేక్షణ చేస్తుందని జిఎం వివరించారు. ప్రమాదాలు నివారించడానికి తమకు ప్రత్యేక రక్షణ బృందం ఉందని తెలిపారు.

'28న జరిగే జాబ్ మేళాను వినియోగించుకోవాలి'

ప్రజాశక్తి - అమలాపురం

ఈ నెల 28వ తేదీన పి.గన్నవరంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లో జాబ్ మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ ఉదయం 10 గంటలకు పి.గన్నవరంలోని గ్రేస్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వికాస కేంద్రం, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాలో సుమారు 10 కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. కావున నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 10వ తరగతి నుంచి పిజి వరకు చదివిన వారికి వివిధ స్థాయిలలో ఉద్యోగాలు పొందే వెసులుబాటు ఉందన్నారు. విద్యార్హత ధ్రువపత్రాలు పరిశీలన అనంతరం ఎటువంటి పరీక్షలు, రిజిస్ట్రేషన్ ఫీజులు లేకుండానే కంపెనీల ప్రతి నిధులు అక్కడికక్కడే అభ్యర్థులకు ముఖాముఖి ఇంటర్వ్యూ చేసి, ఎంపికైన వారికి నియామకపు ఉత్తర్వులు జారీ చేస్తారన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు వెతుక్కోలేని వారికి, ఒకే చోట అనేక అవకాశాలను పొందడానికి ఇదొక చక్కటి వేదికన్నారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరిశేషు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తుంది'

ప్రజాశక్తి - రామచంద్రపురం, కె.గంగవరం

రామంచద్రపురం మండలం కొత్తూరులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎఒ టివి ఆర్.మణిదీప్ మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున దమ్ములు వేగంగా పూర్తి చేయాలన్నారు. 2025 ఖరీఫ్ సీజన్ త్వరగా ముగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గరికిపాటి సూర్యనారాయణ, రైతులు పాల్గొన్నారు. కె.గంగవరం మండలం కుందూరు, తామరపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ శాఖ ఎఒ ఎ.సద్గురుమూర్తి, రామచంద్రపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎవిఎస్.రంగారావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, పంచాయతీ కార్యదర్శి గౌరీశంకర్, రైతులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - మండపేట

పట్టణంలోని వాటర్ వర్క్స్‌లో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు మంగళవారం శంఖుస్థాపన చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు లో వోల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత వేగుళ్ల పట్టాభి రామయ్యచౌదరి, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ ఎస్.రాజబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు వేగుళ్ళ నారాయణరావు, పిల్లి గణేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, కౌన్సిలర్లు మెండు బాపిరాజు, నీలం దుర్గమ్మ, మొండి భవాని, డిఇ వై.విజయానంద్, ఇఇ కె.రత్నాలరావు, ఇతర అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ నిర్మాణ కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ల

మండల పరిధిలోనే బదిలీలు చేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు

తమను మండలాల పరిధిలోనే బదిలీలు చేయాలని సచివాలయ ఉద్యోగులు కోరారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ ఎ.రాజును పలువురు సచివాలయ ఉద్యోగులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీల కంటే ముందు ఉద్యోగన్నతులు కల్పించాలన్నారు. ప్రస్తుత జీతాల దృష్ట్యా మండల పరిధిలోనే సచివాలయ ఉద్యోగుల బదిలీ చేయాలని కోరారు. నోషనల్ ఇంక్రిమెంట్లు ఇప్పించాలని, జిఒ నెంబర్-5ను సవరించాలన్నారు. ప్రస్తుతం నెలకు రూ.30 వేలు జీతంతో పనిచేసే తమను మండలాలు దాటి బదిలీ చేయడం వల్ల ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురవుతాయని వారు వాపోయారు. తక్కువ జీతంతో ఉన్న మాలాంటి ఉద్యోగులకు ఎవరికి లేని నిబంధన తీసుకు రావడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

NAME CHANGE

I, ALLAM ABHIRAM (New Name), S/o. Allam Satyanarayana, previously called ALLAM HOSANNA (Old Name), Resident of D.No. 2-104, Agraharam, Chollangipeta, Chollangi, Tallarevu Mandalam, East Godavari - 533461. Now changed my name from **ALLAM HOSANNA** (Old Name) to **ALLAM ABHIRAM** (New Name). Hence forth I wil be called as **ALLAM ABHIRAM** (New Name) for all purpose.

పేరు మార్పు

మల్కిపురం మండలం, లక్కవరం గ్రామానికి చెందిన మారుబూడి వినీత్ షాలేమ్ రాజ్, S/o. వెంగల్ రావ్ అను నేను తెలియజేయునది ఏమనగా, ఇంతవరకు నా పేరును **మారుబూడి వినీత్ షాల్ రాజ్** S/o. వెంగల్ రావ్ గా పిలవబడగా ఇకపై నా పేరు **మారుబూడి వినీత్ షాలేమ్ రాజ్** గా మార్పు చేయడమైనది. కాబట్టి యావన్మంది గమనించవలసిందిగా కోరుచున్నాను.

మారుబూడి వినీత్ షాలేమ్ రాజ్
S/o. వెంగల్ రావ్,
డో.నెం. 1-47, లక్కవరం,
మల్కిపురం మండలం,
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,

లింక్ దస్తావేజులు పోయినవి

పద్మావతి దొంతంశెట్టి, W/o. సత్యనారాయణ, డో.నెం. 46-12-7/ఎ, దానవాయిపేట, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజులు 1) **1842/1944, Dt. 19-7-1944, SRO, రాజమండ్రి,** 2) **8426/1985, Dt. 14-10-1985, SRO, రాజమండ్రి,** 3) **30/1987, Dt. 8-6-1987, SRO, రాజమండ్రి,** 4) **3871/1987, Dt. 1-6-1987, SRO, రాజమండ్రి,** 5) **5857/1987, Dt. 20-7-1987, SRO, రాజమండ్రి** నెంబర్లు గల ఒరిజినల్ లింక్ దస్తావేజులు **ది. 10-6-2025వ తేదీన** నేను కవరులో పెట్టుకొని ధవళేశ్వరం బస్టాండ్ వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా ధవళేశ్వరం బస్టాండ్ వద్ద పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక ఎవరికైన పై లింక్ దస్తావేజులు దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను. తెలియపర్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

పద్మావతి దొంతంశెట్టి
46-12-7/ఎ, దానవాయిపేట, రాజమండ్రి
తూ॥గో॥జిల్లా, సెల్: 9441149614

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల అప్పీలెంట్ కమీషన్ వారి కోర్టు : విజయవాడ
I.A. No. 1401/2024 & I.A.No. 1402/2024 in F.A. No. 736/2024

బిట్వీన్ :
IFB ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిప్రజెంటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సిద్ధార్థ మిశ్రా, L1, వేర్న ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గోవా ....అప్పీలెంట్ / 4th అపోజిట్ పార్టీ
1) వస్కూరి నాగలక్ష్మి మరియు 4 ఇతరులు
టు : రెస్పాండెంట్ -2 :
వస్కూరి పూజిత తనూజ, తండ్రి : వెంకట రామయ్య, వయస్సు 18 సం॥లు, నివాసం: డోర్ నెం. 1-129/2, ఆంజనేయస్వామి గుడి దగ్గర, బి.సవరం, రాజోలు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై తెలిపిన అప్పీలు మీకు నోటీసు నిమిత్తం ది.17-7-2025న వాయిదా వున్నందున ఆ రోజున మీరు ప్రత్యక్షంగా గానీ, లాయరుగారి ద్వారా గానీ హాజరు కావలయును. లేనియెడల ఈ అప్పీలు మీ పరోక్షమున తీర్మానం చేయబడునని ఈ పత్రికా ప్రకటన మూలంగా తెలియజేయటమైనది.
వాయిదాతేది : 17-7-2025

ఉప్పులూరి ప్రకాశం,
అడ్వకేట్, విజయవాడ.
ఫోన్ : 94403 23149

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
G.O.P. No. 41/2025

Between:
Nethi Mammadevi
(In the matter of minors 1. Neti Shanmukha Dhanunjaya Rammohan, 2. Nethi Venkata Sai Naga Vijay Dhanush, residents of Annavaram Village, Sankhavaram Mandal, Kakinada District) ***...Petitioner***
AND
Nill ***...Respondents***

పై నెంబరులో తెలిపిన పిటీషనరు కుమారులు 1. నేతి షణ్ముఖ సత్య ధనుంజయ రామ్మోహన్, 2. నేతి వెంకట సాయి నాగ విజయ్ ధనుష్ అనువారలు మైనర్లు అయినందున పిటీషనరుకి ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిని ఆమె కుమారులు చదువులు, తదితర ఖర్చులు నిమిత్తం అమ్ముటకు పర్మిషను ఇప్పించవలసినదిగా పై పిటీషనరు ఈ ఒరిజినల్ పిటీషను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయము పైన ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల **ది. 27-6-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

SCHEDULE

East Godavari District, Presently Kakinada District, Tuni Sub Registry, Sankhavaram Mandal, Annavaram Village, nearby Door No. 6-220, Ziroyiti Wet S.No. 81/2, Plot No. 81 after dividing as plots, residential site and extent of 144.44 or 120.76 mts on western side out of 166.66 residential site situated within following empty side boundaries.

EAST: Land sold to Akasapu Naga Maleeswara Rao 50 feets. **SOUTH:** Plot No. 78 site 26 feets. **NORTH:** Plot No. 78 site 50 feet. **WEST:** 25th feets width road 26 feets.

The above boundaries 144.44 sq.yards, all easementary rights usual rights etc.,

J.S.N.G.A.RAJU
Advocate, Prathipadu
Cell: 9985065778

In the Court of the IIIrd Additional District Judge at Kakinada
E.P. No. 9/2024 in **O.S. No. 85/2023**

Between:
Magapu Sundara Rao ***...DHr/ Plaintiff***
AND
Medisetti Mohana Sandhya ***...JDr/ Defendant***

To:
Medisetti Mohana Sandhya, W/o. Suresh, R/o. D.No. 5-184, Venkata Ramana Nagar, Indrapalem, Kakinada.

పై నెంబరు అమలు గ్రంధములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 09-07-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఆర్.గోపిమోహన్
జి.వి.వి.ఎస్.వరప్రసాద్
అడ్వకేట్స్, కాకినాడ, సెల్:9849893889

సర్టిఫికెట్ పోయినవి

పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, తొండంగి మండలం, ఎస్.సి. పేట కాలనీ, డో.నెం. 6-33రు కాపురస్తులు ముప్పిడి అర్జునరావు గారి కుమార్తె **ముప్పిడి ఝాన్సీ** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క 10వ తరగతికి సంబంధించిన అనగా జిల్లా పరిషత్ హైస్కూలు, బెండపూడి (Z.P. High School, Bendapudi), Roll No.**2208123528**, ది.06-06-2022 గల 10వ తరగతి మార్కుల సర్టిఫికెట్‌ను జిరాక్స్ నిమిత్తం ది.13-06-2025వ తేదీన మా ఇంటి నుండి బెండపూడి బస్‌స్టాండ్ దగ్గర గల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా నా యొక్క 10వ తరగతి మార్కుల సర్టిఫికెట్ పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

ముప్పిడి ఝాన్సీ
D/o. అర్జునరావు, డో.నెం.6-33, ఎస్.సి.కాలనీ,
తొండంగి మండలం, కాకినాడ జిల్లా - 533406
ఆంధ్రప్రదేశ్, సెల్: 8125244052

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A NO: 642/2022 IN O.S.No. 186/2020

Between:
సంగిసెట్టి సూరయ్య, S/o. సూర్యనారాయణ, డోర్ నెంబర్: 3-176, శ్రీరాం నగర్, అనపర్తి గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్ : 533 342. **...వాది**
మరియు
బుద్ధవరపు శ్రీనివాస సూర్యనారాయణ (DIED) and 3 others, **...ప్రతివాదులు**
To:
D-4: బుద్ధవరపు మంజు అంజని, D/o. బుద్ధవరపు శ్రీనివాస సూర్యనారాయణ (లేటు), డోర్ నెంబర్: 3-65, సూర్య స్ట్రీట్, ద్రాక్షారామం, రామచంద్రాపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పిన్: 533262.

పై నెంబరు దావా గ్రందమునకుగాను 4వ ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్ట్ నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్ట్ నోటీసులు త్రిప్పి వేయుచున్నారు కావున **ది. 01-07- 2025 ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గని లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారాగాని శ్రీ పైన తెలిపిన కోర్ట్ వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలుపుకోనవలెను, లేనియడల సదరు పీటిషన్ ను మీకు పరోక్షంగా శ్రీ కోర్ట్ వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వార తెలియజేయడమైనది)
టి.వి.వి.రమణమూర్తి, అడ్వకేట్
దుప్పలపూడి, సెల్: 9652736367(4)

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No. 91/2023

Between:
కర్రి విజయ భాస్కరరెడ్డి, S/o. బ్రహ్మారెడ్డి, డోర్ నెంబర్: 2-53/2, కోప్పవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, పిన్ కోడ్ : 533346. **...వాది**
మరియు
1. మోర్త మీరయ్య, S/o. ఈశ్వరుడు, హరిజన కాలనీ, మదిగాపేట, చర్చి ఎదురుగా, శివల గ్రామం, K.గంగవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్ : 533262
2. మోర్త ఈశ్వరుడు, S/o. మీరయ్య, హరిజన కాలనీ, మదిగాపేట, చర్చి ఎదురుగా, శివల గ్రామం, K.గంగవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్ :533262 **...ప్రతివాదులు**

పై నెంబరు దావా గ్రందమునకుగాను 1 & 2 ప్రతి వాదులు హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్ట్ సమన్స్ పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్ట్ సమన్స్ త్రిప్పి వేయుచున్నారు కావున **ది. 01-07-2025 ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గని లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారాగాని శ్రీ పైన తెలిపిన కోర్ట్ వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలుపుకోనవలెను, లేనియడల సదరు పీటిషన్ ను మీకు పరోక్షంగా శ్రీ కోర్ట్ వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వార తెలియజేయడమైనది)
టి.వి.వి.రమణమూర్తి, అడ్వకేట్
దుప్పలపూడి, సెల్: 9652736367(4)

In the Court of the IV Addl. Civil Judge (Junior Division), Rajamahendravaram
O.S. No. 381/2024

Between:
Bank of Baroda, a Body Corporate Constituted under the Bank ing Companies (Acquisition and Transfer of Undertakings) Act, 1970, having branches all over India including the one at Kothapalli, represented by it's Principal Officer and Branch Manager, Kumarapu Bhaskara Rao, Kothapalli, Gokavaram Mandal. ***...Plaintiff***
AND
1. Govardhanam Sita Rama Gowthami, D/o. late Anantha Kesavacharyulu, H.No. 802, Second Floor, Saraswathi Apartments, Chandrika, Avanthika Raki Avenues, Rajanagararam, Rajanagaram Mandal, JCJ Rajamahendravaram.
2. Govardhanam S.Phaneendra Geetavani, W/o. late Anantha Kesavacharyulu, H.No. 802, Second Floor, Saraswathi Apartments, Chandrika, Avanthika Raki Avenues, Rajanagararam, Rajanagaram Mandal, JCJ Rajamahendravaram.
3. Govardhanam Bhaskara Sarath Chandra, W/o. late Anantha Kesavacharyulu, H.No. 802, Second Floor, Saraswathi Apartments, Chandrika, Avanthika Raki Avenues, Rajanagararam, Rajanagaram Mandal, JCJ Rajamahendravaram. ***...Defendants***

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 01-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మైలవరపు శ్రీకాంత్
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
24-6-2025 సెల్:9848061368